ChimataMusic.com

# నా గొంతు శృతిలోన.. నా గుండె లయలోన

**చిత్రం: జానకి రాముడు (1988)**

**పాడినవారు: S P బాలు, చిత్ర**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

ఆ.. తానన తననానా..

ఆ.. ఆ అ అ.. అ అ ఆ అ..

ఆ.. నా గొంతు శృతిలోనా.. నా గుండె లయలోనా

పాడవే పాడవే కోయిలా..

పాడుతూ పరవశించు జన్మజన్మలా!!

ఆ.. నా గొంతు శృతిలోనా.. నా గుండె లయలోనా

పాడవే పాడవే కోయిలా..

పాడుతూ పరవశించు జన్మజన్మలా!!

ఆ.. నా గొంతు శృతిలోనా..

ఆ.. నా గుండె లయలోనా!!

## చరణం 1:

ఒక జన్మ పదిజన్మలై.. అనుబంధమవ్వాలనీ!!

అన్నిటా ఒక మమతే పండాలని.. అది దండలో దారమై ఉండాలని
అన్నిటా ఒక మమతే పండాలని.. అది దండలో దారమై ఉండాలని

కడలిలో అలలుగా.. కడలేని కలలుగా, నిలిచిపోవాలనీ!!

పాడవే.. పాడవే.. కోయిలా..
పాడుతూ పరవశించు జన్మజన్మలా!!

ఆ.. నా గొంతు శృతిలోనా..
ఆ.. నా గుండె లయలోనా!!

## చరణం 2:

ప్రతిరోజు నువు సూర్యుడై.. నన్ను నిదుర లేపాలనీ..
ప్రతి రేయి పసిపాపనై.. నీ ఒడిని చేరాలనీ!!

కోరికే ఒక జన్మ కావాలని.. అది తీరకే మరుజన్మ రావాలనీ..
కోరికే ఒక జన్మ కావాలని.. అది తీరకే మరుజన్మ రావాలనీ!!

వలపులే రెక్కలుగా.. వెలుగులే దిక్కులుగా, ఎగిరిపోవాలనీ!!

పాడవే.. పాడవే.. కోయిలా..
పాడుతూ పరవశించు జన్మజన్మలా!!

**నా గొంతు శృతిలోనా.. ఆ.. నా గుండె లయలోనా!!**

**పాడవే పాడవే కోయిలా..**

**పాడుతూ పరవశించు జన్మజన్మలా!!**

**తానానె తననానా.. తానానె తననానా.. ఆ!!**